30. **28 -10 -2018**: అంబేద్కర్ బౌద్ధ స్వీకార దినోత్సవ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా శాఖ నిర్వహణ లో అధ్యయన తరగతులు. రాష్ట్ర అధ్యక్షుడు బి.జార్జి, బౌద్ధ రచయిత బొర్రా గోవర్ధన్ వక్తలు. నిర్వహణ డి.సంతోష్ కుమార్, పి.మహేందర్.

31. **04 -11 -2018**: సూర్యాపేట జిల్లా మాధవరాయని గూడెంలో మానవ వాద అధ్యయన తరగతులు. నిర్వహణ జిల్లా అధ్యక్షుడు వల్లపుదాసు వెంకటేశ్వర్లు. రాష్ట్ర అధ్యక్షుడు బి.జార్జి, జిల్లా గౌరవా ధ్యక్షుడు ఆర్. యాకోబ్, సాంబశివ రావు వక్తలుగా హాజరు.

32. **11 -11 -2018**: జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో మానవ వాద అధ్యయన తరగతులు. జిల్లా అధ్యక్షుడు కొంకటి స్వామి, వరంగల్ (అర్బన్) జిల్లా అధ్యక్షుడు పి.కుమార స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చయ్య, సాంబశివ రావు పాల్గొన్నారు.

33. **5, 6 -01 -2019**: మా.వి.వే నిర్వహణలో, విశాఖ పట్నంలో ఫిరా జాతీయ మహాసభలు. తెలంగాణా నుండి 40 మంది హాజరు.

34. **26 -01 -2019**: కులనిర్మూలనసంఘం నిర్వహించిన 47వ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఎం.ఎన్.గుప్తా, కేంద్ర ఉ పాధ్యక్షుడు ఎన్.విక్రం, స్వరాజ్యలక్ష్మి, తుమ్మాభాస్కర్, పి.అనంత రామయ్య, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

35. **14 -04 -2019** : పెద్దపల్లి జిల్లా 8 వ ఇంక్లైయిన్(గోదావరి ఖని) లో, సింగరేణి యాజమాన్యం, రామగుండం-II వారు నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సభలో, మా.వి.వే.కళా మండలి సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి నాస్తికవెంకట స్వామినాయకత్వం లో మా.వి.వే. కళామండలి సభ్యులు దాసరి రామ స్వామి, పి.రాజనర్సు, జూల మోహన్, డి.రాజేంద్రప్రసాద్, డి.రఘుపతి, బి.శేఖర్, కె.రాజనర్సు, అర్చన, ప్రవల్లిక, సౌజన్య కళాప్రదర్శనలిచ్చారు.

36. **15 -05 -2019**:రంగారెడ్డి జిల్లా బాటసింగారం హ్యూమనిస్ట్ సెంటరులో మల్లాది సుబ్బమ్మ 5 వ వర్ధంతి సభ. మహిళల కోసం అధ్యయన తరగతులు.టెన్త్/ ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలకు గ్రామ సర్పంచ్ లతాశ్రీ చేతుల మీదుగా నగదు అవార్డుల ప్రదానం. రాష్ట్ర అధ్యక్షుడు బి.జార్జి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాస్తిక వెంకటస్వామి, డాక్టర్ రాధా రాణి, బి.గోవర్ధన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

37. **19 -05 -2019** : రాష్ట్ర సహాయ కార్యదర్శి నాస్తిక వెంకటస్వామి, సుధారాణి దంపతుల కుమారుడు చైతన్యకు స్వాతితో కుల, మత, కట్న రహిత హ్యూమనిస్ట్ వివాహం.నిర్వహణ సాంబశివ రావు. కేంద్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.ఎన్.మూర్తి తో పాటు పలువురు రాష్ట్ర, కేంద్ర నాయకులు కుటుంబాలతో పాల్గొన్నారు.

38. **01 -06 -2019**: మా.వి.వే. జిల్లా, రాష్ట్ర నాయకునిగా పనిచేసిన జె.శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించారు. హైదరాబాద్ లోని మానవ వాదులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాస్తిక వెంకటస్వామి పాల్గొని మృత శరీర దానం గావించారు.

39. **09 -06 -2019**: హైదరాబాద్ లోని నాగోల్లో జె.శ్రీనివాస్ మృతికి సంతాప సభ. మా.వి.వే. పి.ఆర్.వో.తుమ్మా భాస్కర్ నిర్వహణ.మా.వి.వే. కేంద్ర, రాష్ట్ర, జిల్లా నాయకులలో పాటు మిత్ర సంఘాల నేతలు కూడా పాల్గొన్నారు.

40. **21 -06 -2019**: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో ప్రపంచ మానవ వాద దినోత్సవ సభ.జిల్లా అధ్యక్షుడు కొంకటి స్వామి అధ్యక్షత. రాష్ట్ర ఉ పాధ్యక్షుడు బుచ్చయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాస్తిక వెంకటస్వామి, సాంబశివ రావు, మా.వి.కళా మండలి కళాకారులు పాల్గొన్నారు.

41. **23 -06 -2019**: హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోని గాంధీ దర్శన్ హాల్లో లో ప్రపంచ మానవ వాద దినోత్సవ సభ. విజయగోపాల్ నిర్వహణ. మానవ వాదం పై కవితా పఠనం, పాటలు, నృత్యాలు, మేజిక్ మొదలైన సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు ప్రముఖుల ప్రసంగాలు.

42. **24 -07 -2019**: తెలంగాణా లోని కరీంనగర్, పెద్దపల్లి, నిర్మల్, వరంగల్(అర్బన్), నల్లగొండ, సిద్ధిపేట జిల్లాల్లో, 10 వ తరగతి విద్యార్థులకు 'తార్కిక ఆలోచన ' ప్రతిభా పరీక్షల నిర్వహణ. రాష్ట్ర కన్వీనర్ గా ఆర్.బుచ్చయ్య, జిల్లా కన్వీనర్లు గా కొంకటి స్వామి, నాస్తికవెంకట స్వామి, వి.సాయి కృష్ణ, సారంగ పాణి, బి.బాలస్వామి, బి.గోవర్ధన్ లు ఆయా జిల్లా ల కన్వీనర్లు గావుండి, మిత్రుల సహకారం తో కృషి చేసారు.28 మండలాలనుండి 800 విద్యార్థులు పాల్గొన్నారు.

43. **25 -07 -2019**: కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చయ్య కు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి సన్మానం.

44. **10, 11 -08 -2019:** ముంబైలో మహారాష్ట్ర అంధ శ్రద్ధ నిర్మూలన్ సమితి నిర్వహించిన అంతర్జాతీయ సమా వేశానికి ఆహ్వానం.కేంద్ర నాయకులు, ఎం.ఎస్.ఎన్.మూర్తి, సాంబశివ రావు, రాష్ట్ర కోశాధికారి ఎం.ఎన్. గుప్తా, హైదరాబాద్ కమిటీ సభ్యుడు కె.భీమయ్య, జి.ఈశ్వర లింగం పాల్గొన్నారు.

45. **21 -08 -2019** : సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో ప్రతిభాపరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు సన్మానం బహుమతి ప్రదానం. ముఖ్యాతిది, పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య. సభాధ్యక్షత ఆర్.బుచ్చయ్య.

46. **22 -08 -2019** : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో ప్రతిభాపరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు సన్మానం బహుమతి ప్రదానం. ముఖ్యాతిది, జిల్లాపరిషత్ చైర్ పర్సన్ కనుమల విజయ.గౌరవ అతిథి ఇరుముల్ల రాణి, హుజూరాబాద్ ఎం.పి.పి. అధ్యక్షురాలు. వక్తలు కృష్ణప్రసాద్, ఎం.పి.డి.ఒ, శ్రీనివాసరెడ్డి, ఎం.ఇ.ఒ, సభాధ్యక్షత ఆర్.బుచ్చయ్య, జిల్లా నాయకులు కొంకటి స్వామి, బి.రమేష్, సారంగపాణి, పి.కుమారస్వామి, చంద్రమౌళి, అమరేందర్, కొల్లూరి బుచ్చన్న, సుందరయ్య, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.